ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలీన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

ADVERSITING HERE

ప్రకటనలకు(అడ్వర్టైజ్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.

Publisher & Editior:9391690609,office:7893003409

aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com

సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం 21 సెప్టెంబర్ 2024 పేజీలు : 4


2లో..

# సింగరేణి కార్మికులకు



# కానుక

## 33 శాతం లాభాల బోనస్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం నికర లాభాలు 4701 కోట్ల రూపాయలు
- ఇందులో రూ.2,412 కోట్ల లో 33 శాతం(796 కోట్లు) లాభాల బోనస్గా ప్రకటన
- రూ.2,289 కోట్ల తో సింగరేణి భవిష్యత్, వ్యాపార విస్తరణ ప్రణాళికలు
- సగటున ఒక్కో కార్మికుడికి ఒక లక్ష 90 వేల రూపాయల లాభాల బోనస్
- గతేడాది కన్నా రూ.20 వేలు అదనంగా చెల్లింపు
- కార్మికుల పక్షాన ప్రభుత్వానికి సీఎండీ, కార్మిక సంఘాలు, అధికారుల సంఘాల కృతజ్ఞతలు

దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు తీపి కబురు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) సింగరేణి సాధించిన 4701 కోట్ల రూపాయల లాభాలలో సంస్థ వ్యాపార విస్తరణ ప్రణాళికల కోసం రూ.2,289 కోట్ల కేటాయించగా.. మిగిలిన 2412 కోట్ల రూపాయలపై 33 శాతాన్ని లాభాల వాటా బోనస్ గా కార్మికులకు చెల్లించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రిమండలి సభ్యులతో కలిసి సచివాలయంలో లాభాల బోనస్ను ప్రకటించారు. 33 శాతం వాటా కింద రూ.796 కోట్లను కార్మికులకు లాభాల వాటా గా చెల్లిస్తుండగా ఒక్కొక్క కార్మికుడు సగటున రూ. 1,90,000 వరకు అందుకోనున్నాడు. సింగరేణి చరిత్రలో ఇదే అత్యధిక లాభాల వాటా బోనస్ గా నిలువ నుంది. అలాగే సింగరేణి చరిత్రలో తొలిసారిగా సంస్థ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల బోనస్ ను వర్తింపజేస్తున్నట్లు తెలిపారు.

■ జ్యోతి నగర్, పెద్దపల్లి జిల్లా, అక్షరం న్యూస్

## ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు
# సన్నద్ధం కావాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 4 లక్షల 6 వేల పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా తో 311 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన
- ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
- సన్నరకాల ధాన్యాన్ని గుర్తించి వాటిని ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు
- ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్


2లో..



## పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు పూర్తి చేసి
# నీళ్లందించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- యుద్ధ ప్రాతిపదికన రాత్రి వరకు పనులు పూర్తి చేసి పంట పొలాలకు నీళ్లు వదలాలి..
- పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్..

# సింగరేణి కార్మికులకు దసరా కానుక

(మొదటి పేజీ తరువాయి)

**గతం కన్నా 85 కోట్లు అధికం..**

2022 -23 ఆర్థిక సంవత్సరంలో లాభాల వాటా కింద ప్రకటించిన 32 శాతం తో రూ.711 కోట్లను కార్మికులకు పంపిణీ చేయగా ఇప్పుడు 33%తో రూ. 796 కోట్లు పంపిణీ చేస్తున్నారు. ఇది అప్పటి కన్నా 85 కోట్లు అధికం. అప్పుడు కార్మికులు సగటున ఒక లక్ష 70 వేల రూపాయలు లాభాల బోనస్ గా అందుకోగా ఇప్పుడు సగటున ఒక లక్ష 90 వేల రూపాయలు అందుకోబోతున్నారు. గత ఆర్థిక సంవత్సరం సంస్థలో అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపడంతో ఎప్పుడూ లేనంతగా రూ. 4701 కోట్ల నికర లాభాలను కంపెనీ ఆర్జించింది.

**నాడు లాభాల బోనస్ రూ. 2782** ***%*** **నేడు దాదాపు 2 లక్షలు**

1990 దశకంలో తీవ్ర నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేసి లాభాల బాట పట్టించారు. ఈ నేపథ్యంలో కార్మికులకు లాభాల్లో వాటా ఇచ్చి ప్రోత్సహించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. 1999 -2000 సంవత్సరం లో తొలిసారిగా నాడు వచ్చిన 300 కోట్ల రూపాయల లాభాల్లో 10% అనగా 30 కోట్లను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. నాడు కంపెనీలో ఉన్న ఒక లక్ష 8 వేల మంది కార్మికులకు ఒక్కొక్కరికి సగటున 2,782 రూపాయలను లాభాల వాటాగా పంపిణీ చేశారు. ఈ సాంప్రదాయం దేశంలోని ఏ ప్రభుత్వరంగ సంస్థలోనూ లేదు..నాటి నుంచి సింగరేణి సంస్థ వరుసగా లాభాలు సాధిస్తూ దేశంలోనే అగ్రస్థాయి సంస్థగా నిలుస్తూ వస్తోంది. దీనితో లాభాల వాటా బోనస్ను ప్రతీ ఏడాది పెంచుతూ కార్మికులకు పంపిణీ చేస్తున్నారు. 2013-24లో లాభాల బోనస్ 20 శాతానికి పెరిగింది. అప్పుడు సగటున కార్మికుడు 13,751 రూపాయలు లాభాల వాట బోనస్ గా స్వీకరించాడు. 2021- 22 నాటికి ఇది 30 శాతానికి చేరుకోగా సగటున కార్మికుడికి సుమారు 90 వేల రూపాయల వరకు లాభాల వాటా అందింది. ఈ ఏడాది సింగరేణి చరిత్ర లోనే అత్యధికంగా 33 శాతం లాభాల వాటా బోనస్ గా ప్రకటించడం వలన మస్టర్లు అధికంగా ఉన్న కార్మికులు 2.5 లక్షలకు పైగా బోనస్ అందుకునే అవకాశం ఉంది. అయితే సగటున మాత్రం 1,90,000 రూపాయలను కార్మికులు అందుకోనున్నారు.

**తొలిసారిగా పొరుగు సేవల సిబ్బందికి కూడా బోనస్...**

సింగరేణి కాలరీస్ చరిత్రలో తొలిసారిగా ఈ ఏడాది పొరుగు సేవల కింద పని చేస్తున్న కాంట్రాక్టు, ఒప్పంద కార్మికుల కూడా లాభాల బోనస్ను చెల్లించాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు.. కంపెనీ లో 25 వేల మంది వరకు కాంట్రాక్టు, పొరుగు సేవల సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో గత ఆర్థిక సంవత్సరంలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారికి నిబంధనల ప్రకారం బోనస్ను చెల్లించనున్నారు. సగటున రూ. 5 వేల వరకు లాభాల బోనస్ను కాంట్రాక్టు కార్మికులు పొందే అవకాశం ఉంది. బహుముఖ వ్యాపార విస్తరణ ఈ ఏడాది వచ్చిన 4701 కోట్ల రూపాయల లాభాలలో 2289 కోట్ల రూపాయలను కంపెనీ విస్తరణ , అభివృద్ధి పనుల కోసం కేటాయిస్తున్నట్లు డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క తెలిపారు. కంపెనీ ఆర్థిక సుస్థిరత, భవిష్యత్ కోసం రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించారు.. ఇందులో భాగంగా సోలార్ విద్యుత్ను 1,000 మెగావాట్లకు పెంచాలని, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో మరో 800 మెగావాట్ల సామర్థ్యం కల సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, రామగుండంలో తెలంగాణ జెన్కో భాగస్వామ్యంలో 800 మెగావాట్ల ప్లాంట్ను ,ఒడిశాలో 2400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించి ప్రణాళికలను రూపొందించి ముందుకెళు_న్నట్లు తెలిపారు.

సింగరేణి సంస్థలో వీకే ఓసీ, గోలేటి ఓసీ, నైనీ ఓసీలను ఈ ఏడాది ప్రారంభించనున్నట్లు, తద్వారా ఏడాది ఉత్పత్తి లక్ష్యం 72 మిలియన్ టన్నులకు చేరుకోనుందన్నారు. అలాగే నూతన సీహెచ్పీల నిర్మాణం, కార్మికుల సౌకర్యార్థం క్వార్టర్లు, కార్మికుల పిల్లల కోసం సింగరేణి పాఠశాల ఆధునికీకరణ, రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు, ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణ, క్యాథ్ ల్యాబ్ల ఏర్పాటు, క్యాంటీన్ల ఆధునికీకరణ, హైదరాబాద్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వ్యాపార విస్తరణ చర్యలతో కంపెనీకి ఉజ్వల భవిష్యత్ ఉందని, కాబట్టి కార్మికులు, అధికారులు సమర్థంగా పనిచేస్తూ రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తికి కృషి చేసి సంస్థను ఆదర్శవంతమైన కంపెనీగా తీర్చిదిద్దాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీమతి కొండా సురేఖ, శ్రీమతి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, గడ్డం వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేంసాగర్ రావు, ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘ నాయకులు జనక్ ప్రసాద్, అధికారుల సంఘం నాయకులు లక్ష్మీ పతి గౌడ్, జీఎంలు సుభానీ, రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు లాభాల వాటా ను ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రి కి కార్మికుల తరఫున సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి సంస్థలో గల 41,500 మంది కార్మికులు, అధికారులకు ఈ బోనస్ ను దసరా పండుగకు ముందు చెల్లించేందు ఏర్పాట్లు చేయాలని ఆయన సిబ్బంది, ఆర్థిక శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.

# ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కావాలి

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -20 అక్షరం న్యూస్:** జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కు సంబంధించి వరి పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 4 లక్షల 6 వేల పైగా మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని, వీటి కొనుగోలుకు 311 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్ లో గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2320 , సాధారణ రకం ధాన్యానికి 2300 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.

ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు , టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్



తెలిపారు. ధాన్యం దిగుబడి ఆధారంగా అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలని అన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వత్తులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సన్న రకాల ధాన్యాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కొనుగోలు చేసిన తర్వాత ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన నివేదిక సమర్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు.

ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ఈ అంశం రైతులలో విస్తృతంగా వెళ్ళాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ..నీళ్లందించాలి

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 20( అక్షరంన్యూస్):** యుద్ధ ప్రాతిపదికన పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు రాత్రి వరకు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. కెనాల్ బెడ్ 6 మీటర్ ల మేరకు పనులు చేయాల్సి ఉండగా, మూడు మీటర్ లకు పైగా పనులు పూర్తి అయినట్లు ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్ కలెక్టర్ కు తెలిపారు. కెనాల్ బెడ్ పనులు రాత్రి వరకు పూర్తి చేసి వెంటనే రైతులకు సాగునీరు వదలాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఇఇ అనన్య, అధికారులు తదితరులు ఉన్నారు.

## .. సన్నద్ధం కావాలి



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 20 (అక్షరంన్యూస్):** జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 ధాన్యం పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసంలో ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారీగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగా పని చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, తూకం యంత్రాలు, టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం దిగుబడి ఆధారంగా అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 6 లక్షల 77 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా ఉందని, ఇందులో 4 లక్షల 29 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని, వీటి కొనుగోలుకు 236 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అంచనా వేసామని కలెక్టర్ తెలిపారు. సన్న రకాల ధాన్యం గుర్తింపు కోసం వ్యవసాయ విస్తరణ అధికారులను పెద్ద కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అక్టోబర్ 1 నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర మొదల అంశాలను వివరిస్తూ కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నివేదిక సమర్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డీవో ఆర్. సన్యాసయ్య, డి.సి.ఎస్.ఓ. కె. చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వి. వెంకట్ రమణ, లీగల్ మెట్రాలజీ డి.ఎల్.ఎం.ఓ. బి. విజయ్ కుమార్, డి.ఎం.ఓ. ఎం.ఏ. అలీం, డి.సి.ఎం.ఎస్. బిజినెస్ మేనేజర్ కె. సందీప్, డి.సి.ఓ. అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.డి. ఆసిఫ్ అన్వర్, ఎఫ్.సి.ఐ. మేనేజర్ కె. ఎన్. రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి ఓ. మహమ్మద్ నూరుద్దీన్, డి.పి.ఎం. బి.దర్గయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ 2024 అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలు ప్లాస్టిక్ ఇతర వ్యర్థ పదార్థాలు తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలని ప్రతి విద్యార్థి స్వచ్ఛత హి సేవ స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్ ఏ.సమద్ ప్రిన్సిపల్ రవీందర్ ,లెక్చరర్స్ పాల్గొన్నారు

## చర్ల మానయ్య 4 వ వర్ధంతి నివాళులు అర్పించిన ఆవుల రాజిరెడ్డి



**మెదక్, బ్యూరో, హత్నూర సెప్టెంబర్,20( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని లింగాపూర్ గ్రామంలో చర్ల మణయ్య 4 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణి చేసి మాట్లాడుతూ మణయ్య సార్ చేసిన సేవలు మరువలేనివి మారుమూల గ్రామాల విద్యార్థులకు విద్యను అందించి విద్యార్థులకు ఉన్నత స్థాయి తీర్చిదిద్దిన ఘనత మణయ్య సార్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సోమన్నగారి రవీందర్ రెడ్డి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సుజాత మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నర్సాపూర్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా మాజీ సర్పంచ్లు లు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు లింగాపూర్ మాజీ సర్పంచ్ చర్ల లక్ష్మి కొన్యాల వెంకటేష్ చర్ల సందీప్ మణిదీప్ ఆంజనేయులు నవీన్ కుమార్ సోహెల్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం సభ



**చొప్పదండి/ కరీంనగర్, సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణం లోని గాందీ నగర్ అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం సభ ని నిర్వహించారు. ఈయొక్క శుక్రవారం సభలో పిల్లల ఆరోగ్యం గుర్చి, పిల్లల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గుర్చి, పిల్లల ఎత్తు, బరువును అంగన్వాడీ కేంద్రం లో సరి చూసుకోవాలని తల్లులకి సూచించారు. అలాగే ప్రభుత్వ వైద్యుడు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ దేవమణి, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ఐ మండల స్థాయి ఎంపిక

**కొడకండ్ల,సెప్టెంబర్20(అక్షరం న్యూస్):**కొడకండ్ల మండలంలోని ఎంఆర్సి వద్ద ఎస్ జి ఎఫ్ ఐ మండల స్థాయి ఎంపిక మరియు టోర్నమెంట్ కార్యనిర్వహణ కొరకు మండలంలోని అన్ని పాఠశాలల లోని వ్యాయామ ఉపాధ్యాయులు మరియు వ్యాయామ దర్శకులు పాల్గొని మండల నోడల్ అధికారిని గ్రేస్ కెజీయా రాణి సమక్షంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ సెప్టెంబర్ 23,24తేదీలలో అన్ని పాఠశాలల విద్యార్థులకు ఆటలు నిర్వహిస్తు సెలక్షన్స్ చేపట్టాలని, అండర్14,17 విభాగాలుగా బోనోఫైడ్ ఆధారంగా అర్హత నిర్ణయించి నైపుణ్యం గల విద్యార్థులను ఎంపిక చేయాలని చర్చించుకున్నారు.ఈ సమావేశం లో మొండ్రాయి పాఠశాల పి.డి సైదులు,కొడకండ్ల జెడ్ పిహెచ్ఎస్ పి.డి శేఖర్,మోడల్ స్కూల్ పిఈ టి సుధాకర్,గురుకుల కస్తూరిబా గాంధీ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయురాళ్లు శిరీష,హ లిమున్నిసా పాల్గొన్నారు.



# మంగలపల్లిలో జరిగిన శుక్రవారం సభ





**-గర్భిణీ స్త్రీ లకు సీమంత కార్యక్రమం**
**పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం**

చొప్పదండి/ కరీంనగర్,( అక్షరం న్యూస్): శు క్రవారం రోజున ఐసిడిఎస్ ప్రాజెక్టు గంగాధర ఆధ్వర్యంలో చొప్పదండి మండలంలోని మంగళపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసము శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి,ఏఎన్. ఎమ్ సుజాత, అంగన్వాడీ టీచర్ సరోజ,గ్రామ పెద్దలు గ్రామ మాజీ సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి,గడ్డం మోహనరెడ్డి, ఆశ తల్లులు హాజరు అయినారు. పోషకాహార ప్రాముఖ్య త, అనిమియా కిచెన్ గార్డెన్,ఆరోగ్య మహిళా ప్రోగ్రాం,పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహనా కలిపించారు.గర్భిణీ స్త్రీ లకు సీమం తాలు,పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం చేశారు.

# మత్స కారుల రాష్ట్ర సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ

**చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 20 ( అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణం లోని ముదిరాజ్ సంఘం లో శుక్రవారం రోజున మత్సకారుల రాష్ట్ర సదస్సు గోడ పత్రికను తెలంగాణ మత్సకారులు మత్సకార్మిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పిట్టల వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు నూనె శేఖర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం లో జరిగే రాష్ట్ర సదస్సుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణం లోని ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.



# సఖి సేవలపై విద్యార్థులకు అవగాహన

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ - 20(అక్షరం న్యూస్ ):** సఖి సేవలపై శుక్రవారం కేజీబీవీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం నిర్వాహకులు న్యాయవ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసరంలో బాలికలు 181హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలన్నారు.అదే విధంగా సైబర్ నేరాలు, బాలకార్మిక నిరోధకచట్టాలు, మహిళ సంరక్షణ చట్టాలు, బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో షీ టీం ఏ ఎస్ ఐ ప్రేమలత,, సఖీ బృందం, కేస్ వర్కర్ సుమలత, ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయునులు, విద్యార్థినిలు, పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలి








**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి..**

**- బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్..**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 20 (అక్షరంన్యూస్):** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించి, వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రుణమాఫీ జరిగిన రైతులకు సదరు ఫలితం దక్కేలా రుణాలు రెన్యువల్ చేయడం, వరద బాధితులకు వస్తున్న సహాయ సొమ్ము లావాదేవీలు త్వరితగతిన పూర్తి చేయడంలో బ్యాంకర్ల పని తీరును కలెక్టర్ ప్రశంసించారు. బ్యాంకర్ల సహకారంతో వరద బాధితులకు ప్రభుత్వ సహాయం త్వరగా అందించామని అన్నారు.

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్ల గ్రౌండింగ్ విజయవంతంగా చేశామని, ప్రస్తుతం గ్రౌండ్ చేసిన యూనిట్లకు అవసరమైన సహాయ సహకారాలు, సలహాలు, ఆర్థిక అక్షరాస్యత అందించాలని కలెక్టర్ సూచించారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్లు ఏర్పాటు చేసిన స్వశక్తి మహిళా సంఘాలతో బ్యాంకర్లు అవగాహన కార్యక్రమం చేపట్టి ఖాతాల నిర్వహణ, ప్రభుత్వ పన్నులు, వ్యాపారం నిర్వహణ, విస్తరణకు చేయాల్సిన కృషి, మొదలగు వాటిపై ట్రైయినర్లు వివరించేలా చూడాలని అన్నారు.

జిల్లాలో యువత, మహిళలు ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ఉపాధి కల్పన మొదలగు పథకాల ద్వారా ప్రారంభించిన యూనిట్ల స్థితిగతుల సమీక్ష చేయాలని అన్నారు. వ్యవసాయ ఆధారిత యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్న రైతులకు అవసరమైన సలహాలు అందించాలని అన్నారు.

బ్యాంకర్లు క్షేత్రస్థాయిలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను వివరించాలని అన్నారు. మండల సమాఖ్య సంఘాలతో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, రుణమాఫీకి సంబంధించి సాంకేతికత సమస్యలు ఉన్న బ్యాంకు ఖాతాల వివరాలను సంబంధిత బ్యాంకు మేనేజర్ లు అప్ డేట్ చేయాలని అన్నారు. రుణమాఫీ పూర్తయిన రైతులకు పంట రుణాలు జారీపై దృష్టి సారించాలని అన్నారు.

చిన్న సూక్ష్మ తరహా పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకర్లు సంపూర్ణంగా సహకరించాలని, ముద్ర రుణాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని రుణ పరిమితి పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజలలో ఆర్థిక అక్షరాస్యత పెంచే దిశగా క్యాంపులను విస్తృతంగా నిర్వహించాలని బ్యాంకర్లకు సూచించారు.

ఈ సమావేశంలో డిఆర్డీవో ఆర్. సన్యాసయ్య, ఎల్డిఎం శ్రీనివాస్ రెడ్డి, ఎస్బిఐ ఆర్ఎం లింగ స్వామి, యుబిఐ ఏజిఎం సుధాకర్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించాలి

**- ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్**




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -20(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించాలని ఎస్. ఎఫ్. ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ డిమాండ్ చేశారు.ఒకవైపు ఉపాధ్యాయుల,అద్యాపకుల కొరత ,మరోవైపు ప్రిన్సిపాల్ ల కొరత తో జూనియర్ కళాశాల విద్య తిరోగమన దిశలోకి పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ,అద్యాపక ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు.కళాశాల ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలు పెరిగాయని, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేని పరిస్థితి ప్రభుత్వ కళాశాలలో ఉందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం, హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షం లో విద్యార్థులఅందరిని ఏకం చేసి ఉద్యమాలకు పిలుపు నీస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు రామ్ చరణ్, నవీన్, సాయి పాల్గొన్నారు

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

**- పెద్ది గారి శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -20(అక్షరం న్యూస్ ):** పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దగారి శ్రీనివాస్ అన్నారు.ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న గ్యాస్ సబ్సిడీ పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి గ్యాస్ సబ్సిడీ అందజేస్తున్నందున గ్రామంలో సబ్సిడీ పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు

## పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరం

**- కౌన్సిలర్ ఉషారాణి**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 20/ అక్షరం న్యూస్ : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యక్తులు ఆరోగ్యంగా ఉంటారని.. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని నార్సింగి మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం గొల్లబావిలో ఉన్న వ్యర్థ పదార్థాలను, చెత్తను క్లీన్ చేయించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా స్వచ్ఛత సంస్కార్ అనే నినాదంతో పరిసరాలు పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను చెత్తను పరిశుభ్రం చేసుకోవటం ద్వారా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. అలాగే ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పని చేయాలని కోరారు. స్వచ్ఛతా హి సేవా స్ఫూర్తిని అందరూ కొనసాగించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు దాసు, సత్తయ్య, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.